రాజన్నను దర్శించుకున్న ఐజీ రంగనాథ్

ఆలయంలో కోడెమొక్కు చెల్లించుకుంటున్న ఐజీ దంపతులు

వేములవాడ టౌన్,మార్చి 18 : వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి వారిని సోమవారం ఐజీ రంగనాథ్ దంపతులు దర్శించుకున్నారు. ఆలయంలో రాజన్నకు కోడె మొక్కు చెల్లించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ నాగిరెడ్డి మండపంలో వారికి అర్చకులు వేదోక్త ఆశీర్వచనం చేయగా, పర్యవేక్షకుడు నాగుల మహేశ్ వారికి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. వారి వెంట వేములవాడ డీఎస్పీ నాగేంద్రాచారి, పట్టణ సీఐ కరుణాకర్, రూరల్ సీఐ శ్రీనివాస్, ప్రొటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు, ఆలయ ఇన్‌స్పెక్టర్లు పవన్‌కుమార్, శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.

సేవలను సద్వినియోగం చేసుకోవాలి

కొదురుపాక బీసీఎం కంటి దవాఖానలో శస్త్ర చికిత్సలు చేసుకున్న వారితో డాక్టర్ వైరాగ్యం రాజలింగం

బోయినపల్లి, మార్చి 18: కొదురుపాక బీసీఎం కంటి దవాఖాన సేవలను అన్ని వర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని దవాఖాన వ్యవస్థాపకుడు డాక్టర్ వైరాగ్యం రాజలింగం కోరారు. ఆదివారం రాత్రి వరకు కొదురుపాక బీసీఎం కంటి దవాఖానలో 52 మందికి ఉచిత కంటి ఆపరేషన్లు చేశారు. సోమవారం పరీక్షించి ఇంటికి పంపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కొదురుపాక కంటి దవాఖానలో కంటి సమస్యల పరిష్కారంతోపాటు పేదలు, అభాగ్యులకు ఉచితంగా కంటి ఆపరేషన్లు చేసి వారికి అండగా నిలుస్తున్నట్లు చెప్పారు. ఆదివారం మినహా ప్రతిరోజు కంటి దవాఖానలో రూ.50 నామినల్ ఫీజు తీసుకుని కంటి పరీక్షలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటివరకు దాదాపు 1200 మందికి ఆపరేషన్లు చేసినట్లు ఆయన తెలిపారు.

నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

నిర్మాణ పనులను పరిశీలిస్తున్న జడ్పీ సీఈవో ఉమారాణి

చందుర్తి, మార్చి 18: మండల కేంద్రంలో నిర్మాణ దశలో ఉన్న దవాఖాన, రామారావు పల్లె గ్రామంలో సైడ్‌డ్రెయిన్ పనులను త్వరగా పూర్తి చేయాలని జడ్పీ సీఈవో ఉమారాణి ఆదేశించారు. సోమవారం మండలంలో పర్యటించిన ఆమె నిర్మాణ దశలో ఉన్న 20 పడకల దవాఖాన, రామారావుపల్లెలో సైడ్ డ్రెయిన్ పనులను సందర్శించి, వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ఇక్కడ ఇన్‌చార్జి ఎంపీడీవో బండి ప్రదీప్ కుమార్ ఉన్నారు.

వేములవాడ : పట్టణంలోని పరీక్షా కేంద్రంలో హాల్ టికెట్ నంబర్ల ద్వారా గదిని చూసుకుంటున్న విద్యార్థులు

తెలంగాణ చౌక్: జిల్లా కేంద్రంలోని గీతానగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పరీక్షకు వస్తున్న విద్యార్థులు

'పది' పరీక్షలు ప్రారంభం

- మొదటి రోజు ప్రశాంతం
- జిల్లా వ్యాప్తంగా 6,469 మంది హాజరు

తెలంగాణ చౌక్/వేములవాడ/కోనరావుపేట/రుద్రంగి/ఇల్లంతకుంట, మార్చి 18: పదో తరగతి వార్షిక పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమైనట్లు జిల్లా విద్యాధికారి ఏ రమేశ్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 35 పరీక్షా కేంద్రాల్లో అధికారులు ఏర్పాట్లు చేశారు. కాగా ఇందులో 6,475 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 6,469 మంది హాజరు కాగా, ఆరుగురు గైర్హాజరైనట్లు పేర్కొన్నారు. ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్ష జరిగింది. విద్యార్థులను గంట ముందు నుంచే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించారు. పోలీస్ అధికారులు బందోబస్తు నిర్వహించారు.

వేములవాడ : ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అధికారులతో కల్టెక్టర్

పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి :కలెక్టర్

పదో తరగతి పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ అనురాగ్ జయంతి పేర్కొన్నారు. సోమవారం వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆయన అదనపు కలెక్టర్ గౌతమితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల సౌకర్యాలపై ఆరా తీశారు. పరీక్షా కేంద్రాల్లోకి ఎవరూ సెల్ ఫోన్ తీసుకుని వెళ్లకుండా పకడ్బందీగా చెక్ చేయాలని సూచించారు.

పుట్టెడు దుఖంలో పది 'పరీక్ష'

- ఎగ్జామ్ రోజే తండ్రిమృతి
- గొల్లపల్లిలో కలిచివేసిన మానవీయ ఘటన

ఎల్లారెడ్డిపేటలో పరీక్ష రాసేందుకు బాధతో వెళ్తున్న శ్రావణ్

ఎల్లారెడ్డిపేట, మార్చి 18: పాఠశాల విద్యలో కీలకమైన పదోతరగతి పరీక్ష రోజే తండ్రి అనారోగ్యంతో మృతి చెందగా, పుట్టెడు దుఃఖంలోనూ కొడుకు ఎగ్జామ్‌కు హాజరైన ఘటన గొల్లపల్లిలో జరిగింది. ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లికి చెందిన పుట్టి రవి(38)ది నిరుపేద కుటుంబం. ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. వచ్చిన నెల జీతం, భార్య రేణుక దినసరి కూలీతో కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. శ్రావణ్, సాజిత్ ఇద్దరు కొడుకులు. అయితే రవి కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మంచం పట్టాడు. పరిస్థితి విషమించి సోమవారం ఉదయం మృతి చెందాడు. అయితే పెద్దకొడుకు పదో తరగతి చదువుతుండడం, సోమవారమే టెన్త్ ఎగ్జామ్స్ ఉండడంతో బాధతోనే పరీక్షకు హాజరయ్యాడు. కాగా, రవి అంత్యక్రియలు చేసేందుకు ట్రాక్టర్ అసోసియేషన్, అంబేద్కర్ సంఘం సభ్యులు తలా కొంత పోగు చేసుకుని కర్మకాండ నిర్వహించారు. కాగా, బాధిత కుటుంబానికి దాతలు సాయం అందించాలని, 9553894260 గూగుల్ పే చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

సిరిసిల్ల రూరల్, మార్చి 18: మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ బీసీ సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ కోర్సుల్లో 2024-25 విద్యా సంవత్సరంలో ప్రవేశానికి నిర్వహించే ఎంజేపీటీబీసీడబ్ల్యూ ఆర్‌జేసీ సీఈటీ-2024 కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కరీంనగర్ రిజియన్ సమన్వయ అధికారి గౌతంకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 13 బాలుర గురుకులు జూనియర్ కళాశాలలు, 13 బాలికల జూనియర్ కళాశాలలు ఉన్నాయని, ఎంపీసీ, బీపీసీ, సీఈసీ, ఎంఈసీ, హెచ్‌ఈసీతోపాటు వృత్తి విద్యా కోర్సులు ఉన్నట్లు తెలిపారు. అదే విధంగా గిరిజన సంక్షేమ డిగ్రీ కళాశాలలో ప్రవేశం కోసం నిర్వహించే ఆర్‌డీసీ ఎస్‌ఈటీ కోసం అర్హులైన ఇంటర్ రెండో సంవత్సరం పరీక్షలు రాసిన విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. వివరాలకు www.mjptbcwreis.telangana.gov.in వెబ్ సైట్‌ను సందర్శించాలని కోరారు. ఏప్రిల్ 12లోపు దరఖాస్తులు చేసుకోవాలని, ఏప్రిల్ 28న పరీక్ష ఉంటుందని ఆయన తెలిపారు.

మల్లికార్జునస్వామి కల్యాణం

ఎల్లారెడ్డిపేట, మార్చి 18: బొప్పాపూర్‌లో మల్లికార్జునస్వామి-మేడలమ్మ, కేతమ్మ కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. సోమవారం ప్రత్యేక పూజలు చేయగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. ఇక్కడ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, సెస్ డైరెక్టర్ వర్స కృష్ణహరి, పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, యాదవ సంఘం సభ్యులు ఉన్నారు.

అన్నదాతలను ప్రభుత్వం ఆదుకోవాలి

గంభీరావుపేట, మార్చి 18: వడగళ్ల వర్షంతో నష్టపోయిన వరి పంటలకు కాంగ్రెస్ ప్రభుత్వం పరిహారం అందిస్తూ అన్నదాతలను ఆదుకోవాలని బీజేపీ జిల్లా నాయకులు, ఎంపీటీసీ కోటయ్యగారి రాజేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో రెండ్రోజుల క్రితం కురిసిన వడగళ్లు, ఈదురు గాలులతో నష్టపోయిన వరి పంటలను సోమవారం రైతులతో కలిసి పరిశీలించారు. వీరితో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి ప్రసాద్‌రెడ్డి, రైతులు రమేశ్‌రెడ్డి, రాజు, సంజీవ రెడ్డి, పెంటయ్య, మల్లేశం, లస్మయ్య, మహేశ్, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

దుర్గామాత విగ్రహ ప్రతిష్ఠ

ఎల్లారెడ్డిపేట, మార్చి 18: గొల్లపల్లిలో దుర్గామాత విగ్రహ పునఃప్రతిష్ఠ కార్యక్రమాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా నవగ్రహ, సర్వతోభద్ర మండల స్థాపన, ప్రధాన కళశస్థాపన వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య జరిగాయి. ఇక్కడ పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.

జనశక్తి పేరుతో బెదిరిస్తే కఠిన చర్యలు

- ఎస్పీ అఖిల్ మహాజన్

తెలంగాణ చౌక్, మార్చి 18: జనశక్తి నక్సలైట్ పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ అఖిల్ మహాజన్ హెచ్చరించారు. సిరిసిల్ల పట్టణంలోని సాయినగర్‌కు చెందని పోకల సాయి కుమార్‌ను కోనరావుపేట పోలీసులు అరెస్టు చేసిన వివరాలను సోమవారం ఎస్పీ ఒక ప్రకటనలో వెల్లడించారు. ప్రభుత్వ నిషేధిత విప్లవ సంస్థ అయిన జనశక్తి అరుణోదయ సంస్థల్లో పనిచేస్తూ అమాయక ప్రజలను బెదిరింపులకు పాల్పడతూ పార్టీ ఫండ్ పేరిట ప్రజల వద్ద అధిక మొత్తంలో నిందితుడు డబ్బులు వసూలు చేసినట్లు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇలాంటి ఫోన్‌కాల్స్ వస్తే సంబంధిత పోలీస్ స్టేషన్లలోగాని, జిల్లా పోలీస్ కార్యాలయానికి సమాచారం అందించాలని సూచించారు. నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

సుందరీకరణలో ఆధ్యాత్మిక ఉట్టిపడాలి

- కలెక్టర్ అనురాగ్ జయంతి
- వేములవాడ గుడి చెరువు అభివృద్ధి పనులు, ఏరియా దవాఖానల పరిశీన

వేములవాడ, మార్చి 18: వేములవాడ గుడి చెరువు బండ్ మీద నిర్వహించే సుందరీకరణ పనులు ఆధ్యాత్మికత ఉట్టిపడేలా ఉండాలని కలెక్టర్ అనురాగ్ జయంతి సూచించారు. సోమవారం రాజన్న గుడి చెరువు సుందరీకరణ, పలు అభివృద్ధి పనులను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పూజారి గౌతమితో కలిసి ఆయన పరిశీలించి మాట్లాడారు. పార్కు, ఇతర నిర్మాణాల మ్యాప్‌లను పరిశీలిస్తూ, క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. నటరాజ విగ్రహాన్ని ఆలయ అర్చకుల సలహాలు, సూచనలు తీసుకొని, సంప్రదాయబద్ధంగా ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. మొక్కలు ఎక్కువ సంఖ్యలో నాటాలని, పిల్లలు ఆడుకునే స్థలం విషయంలో అధికారులకు పలు సూచనలు చేశారు. అభివృద్ధి పనులు వచ్చే ఏప్రిల్‌లోగా పూర్తి చేయాలని ఆయన టూరిజం శాఖ అధికారులను ఆదేశించారు. తిప్పాపూర్ బస్టాండ్ సమీపంలోని మున్సిపల్ బండ్ పార్కును పనులను పరిశీలించారు.

వేములవాడ గుడి చెరువు అభివృద్ధి పనులను పరిశీలిస్తూ అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పూజారి గౌతమి

మెరుగైన వైద్యసేవలందించాలి

ప్రభుత్వ దవాఖానలో ప్రజలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని, వైద్య సిబ్బంది చిత్తశుద్ధి, నిబద్ధతతో అప్రమత్తంగా పనిచేయాలని కలెక్టర్ జయంతి సూచించారు. వేములవాడ ఏరియా దవాఖానలో అందుతున్న వైద్య సేవలను కలెక్టర్, అదనపు కలెక్టర్లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసే విధానాన్ని చూసి, రోగులతో మాట్లాడారు.

స్ట్రాంగ్ రూం పరిశీలన

పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా స్ట్రాంగ్ రూంలను కలెక్టర్ పరిశీలించారు. ఇక్కడ వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్, జిల్లా వైద్యాధికారి సుమన్ మోహన్‌రావు, ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ రేగులపాటి మహేశ్ రావు, టూరిజం డీఈ విద్యాసాగర్, జేఈ జీవన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ అన్వేశ్, తహసీల్దార్ మహేశ్ కుమార్, ఆలయ ఈఈ రాజేశ్, డీటీసీపీవో అన్సారీ, ఏఈ నరసింహస్వామి తదితరులు ఉన్నారు.

వేములవాడ మండల పరిషత్ ఉపాధ్యక్షుడిగా దేవరాజు

వేములవాడ రూరల్, మార్చి 18: వేములవాడ మండల పరిషత్ ఉపాధ్యక్షుడిగా చీర్లవంచ ఎంపీటీసీ కనపర్తి దేవరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం వేములవాడ మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆర్డీవో రాజేశ్వర్ వైస్ ఎంపీపీ ఎన్నిక నిర్వహించారు. చీర్లవంచ ఎంపీటీసీ దేవరాజు ఒక్కరే వైస్ ఎంపీపీకి పోటీలో నిలిచారు. దీంతో ఆర్డీవో రాజేశ్వర్ చీర్లవంచ ఎంపీటీసీ దేవరాజును వైస్ ఎంపీపీగా ప్రకటించారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థిగా గెలిచిన దేవరాజు ఇటీవలే కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కాగా ఈ వైస్ ఎంపీపీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి బీజేపీ ఎంపీటీసీ సహకరించడంతో బీజేపీ ఎంపీటీసీ బుర్ర లహరిని మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్‌తో పాటు ఎస్ఐలు బందోబస్త్ నిర్వహించారు.

బార్ అసోసియేషన్ ఎన్నికలకు నామినేషన్లు ప్రారంభం

వేములవాడ, మార్చి 18: వేములవాడ బార్ అసోసియేషన్ ఎన్నికలకు సోమవారం పలు నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల అధికారి కొల్లూరి విద్యాసాగర్ రావు తెలిపారు. అధ్యక్షులకు గుడిసె సదానందం, ప్రధాన కార్యదర్శికి అవధూత రజనీకాంత్, కోశాధికారికి బొడ్డు ప్రశాంత్ కుమార్, జూనియర్ ఈసీ మెంబర్లుగా బీమా మహేశ్ బాబు, వంశీకృష్ణ నామినేషన్లు వేశారని ఆయన తెలిపారు. ఈనెల 20వ తేదీ బుధవారం వరకు నామినేషన్ వేయడానికి గడువు ఉందని ఆయన తెలిపారు.

చిన్నారులకు అక్షరాభాస్యం

వేములవాడ రూరల్, మార్చి 18: వేములవాడ రూరల్ మండలం మల్లారం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణమాసంలో భాగంగా చిన్నారులకు అక్షరాభాస్యం నిర్వహించినట్లు అంగన్‌వాడీ టీచర్ ఉమారాణి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సూపర్‌వైజర్ నిర్మలాదేవి హాజరుకావడంతో పాటు ఆమె చేతుల మీదుగా అక్షరాభాస్యం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళి పాటించాలి

చందుర్తి, మార్చి 18 : ఎన్నికల నియమావళిని తప్పకుండా పాటించాలని తహసీల్దార్ శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ, ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో రాజకీయ పార్టీలు తప్పకుండా కోడ్‌ను పాటించాలన్నారు. గ్రామాల్లోని రాజకీయ పార్టీల వాల్‌రైటింగ్, ఫ్లెక్సీలను తొలగింపజేశారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★I, ADAPELLY VINEETHA, R/o. 2-123/1/1, Seetharampur, Karimnagar, TS. Changed My Name as CHATTA VINEETHA, W/o. Adapelly Rakesh.
NT-328422

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

మద్యం దుకాణాల తనిఖీలు

స్టాక్ వివరాలను తనిఖీ చేస్తున్న ఎక్సైజ్ ఎస్ఐ రవి

చందుర్తి, మార్చి 18: చందుర్తి మండలంలోని రెండు మద్యం దుకాణాలను ఎక్సైజ్ ఎస్ఐ రవి సోమవారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున రోజువారీ స్టాక్ వివరాలను తమకు ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలని మద్యం దుకాణదారులకు సూచించారు. ప్రతిరోజూ సమయపాలన పాటిస్తూ మద్యం దుకాణాలను నడిపించాలని సూచించారు. ఆయన వెంట ఎక్సైజ్ సిబ్బంది ఉన్నారు.

చరిత్ర పరిశోధకుడికి కీర్తి పురస్కారం

డా శ్రీనివాసరాజు

కొత్తపల్లి, మార్చి 18 : ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన చరిత్ర పరిశోధకుడు డాక్టర్ చెన్నమాధవుని శ్రీనివాసరాజు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం కీర్తి పురస్కారానికి ఎంపికయ్యారు. మంగళవారం హైదరాబాద్‌లో జరుగనున్న కార్యక్రమంలో శ్రీనివాసరాజు పురస్కారాన్ని అందుకోనున్నారు. మరుగునపడిన చారిత్రక వాస్తవాలను వెలికితీయడం, చారిత్రక నేపథ్యంలో ఆయన చేసిన రచనలను గుర్తించిన తెలుగు విశ్వవిద్యాలయం కీర్తి పురస్కారాన్ని ప్రకటించింది. డా.చెన్నమాధవుని శ్రీనివాసరాజు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని బోయినపల్లి మండలం వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన వారు. కోటిలింగాల, ఎలగందుల, మన్నెంపల్లి, వడుకాపూర్, పెద్దబొంకూర్, మూలసాల, వాలుగొండ, కాళేశ్వరం, సింగరాయకొండ, ఎల్లమ్మగుట్ట, వేములవాడ లాంటి అనేక చారిత్రాక ప్రదేశాల ఘనతను సమాజానికి పరిశోధనల ద్వారా వెల్లడించారు. అలాగే చారిత్రాక నేపథ్యంలో బహదూర్ కొండలరాయుడు చారిత్రాక నవల, భరతావని చారిత్రక కావ్యం, చక్రేశ్వరదేవి, బొమ్మలగుట్ట శతకం, ప్రిన్సెస్ యశోధర చారిత్రక నాటకం, విద్యార్థులకు భగవద్గీత అనువాదంతోపాటు మరెన్నో రచనలు చేసి జాతీయ, అంతర్జాతీయస్థాయిలో గుర్తింపు పొందారు.

చిన్నారులకు పోషకాహారం అందించాలి

చిన్నారితో వైద్యురాలు లహరిక

వేములవాడ, మార్చి 18: చిన్నారులకు పోషకాహారాన్ని అందించాలని వైద్యురాలు లహరిక సూచించారు. సోమవారం పట్టణంలోని మార్కండేయ నగర్, గాంధీనగర్ అంగన్వాడీ కేంద్రాలను ఆమె సందర్శించి మాట్లాడారు. బాలింతలు, గర్భిణులు చిన్నారులకు పోషక విలువలతో కూడిన ఆహారం అందించినప్పుడే ఆరోగ్యవంతంగా ఉంటారని ఆమె సూచించారు. ఇక్కడ సీడీపీవో సుచరిత, టీచర్లు శ్రీవాణి, కే జ్యోతి తదితరులు ఉన్నారు.

అక్రమ నిర్మాణంపై కలెక్టర్‌కు ఫిర్యాదు

ముస్తాబాద్, మార్చి 18: ముస్తాబాద్ మండల కేంద్రంలోని దుబ్బాక రహదారిలో పంచాయతీ పక్కన నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్నారని జిల్లా పంచాయతీ అధికారి, కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు వేముల సత్యనారాయణ గౌడ్ తెలిపారు. వారిపై ముస్తాబాద్ ఠాణాలో గ్రామ పంచాయతీ అధికారులు సోమవారం ఫిర్యాదు చేశారు. నిర్మాణాలు నిలిపివేసి అనుమతుల ప్రకారం నిర్మించుకోవాలని తెలిపినా పనులు సాగిస్తున్న యజమానులపై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

రాష్ట్రస్థాయి జిజ్ఞాస స్టడీ ప్రాజెక్టులకు ఎంపిక

వేములవాడ రూరల్, మార్చి 18: రాష్ట్రస్థాయి జిజ్ఞాస స్టడీ ప్రాజెక్టులకు నాలుగు ప్రాజెక్టులను ఎంపిక చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ వడ్లూరి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత నెలలో కళాశాల నుంచి 12 ప్రాజెక్టులను రాష్ట్రస్థాయి పోటీలకు పంపగా వాటిలో నాలుగు ఎంపికవడంపై హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, అధ్యాపకులు అఫ్సారీ ఉస్మా, మధు రాజేశ్, వెంకటేశ్వర్లు, ప్రభాకర్, రాజేశ్, శ్రీనివాసులు, నారాయణ, నర్సయ్య, ఏవో అంజాద్ ఆలీ, మధుబాబు, దీపిక, అర్జున్, ఫకీర్‌బాబా, రమేశ్‌బాబు, విద్యార్థులు పాల్గొన్నారు. అగ్రహారం డిగ్రీ కళశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాల గెజిటెడ్ అధ్యాపకుల సంఘం డైరీని ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఆవిష్కరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సురేందర్‌రెడ్డి కృషితో డైరీని ఆవిష్కరించామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మధు రాజేశ్, ప్రధాన కార్యదర్శి తిరుకోవెల శ్రీనివాస్, అధ్యాపకులు పాల్గొన్నారు.

జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడిగా చొప్పరి రామచంద్రం

రామచంద్రం

ఇల్లంతకుంట, మార్చి 18 : మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన చొప్పరి రామచంద్రం రెండోసారి జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడిగా ఎన్నికయ్యారని మండల ముదిరాజ్ సంఘం నాయకులు సోమవారం పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఎన్నికల్లో గెలిచిన రామచంద్రంను పలువురు అభినందించారు.

నీటి సరఫరాపై పక్కా ప్రణాళిక ఉండాలి

- రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిశోర్

కలెక్టరేట్ నుంచి వీసీకి హాజరైన అదనపు కలెక్టర్ పూజారి గౌతమి

కలెక్టరేట్, మార్చి 18 : ఈ వేసవిలో తాగునీటి సరఫరాపై పక్కా ప్రణాళికతో ఉండాలని రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిశోర్ ఆదేశించారు. తాగునీటి సమస్య, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ తదితర అంశాలపై ఆయన సీడీఎంఏ డైరెక్టర్ దివ్య దేవరాజన్ హైదరాబాద్ నుంచి రాష్ట్రంలోని అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు, ఉమ్మడి జిల్లాల ఈఈలు, మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ముందుగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌లో భాగంగా ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలోని రాజకీయ పార్టీల బ్యానర్లు, క్యాలెండర్లు, ఫొటోలు, పోస్టర్లు 24 గంటల్లో తీసి వేయాలని ఆదేశించారు. తాగునీటి సరఫరాపై పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని సూచించారు. నీటికి వనరులు ఎక్కడ ఉన్నాయి, వాటిలో నిల్వ ఎంత ఉన్నాయి, ప్రత్యామ్నాయాలు(పవర్ బోర్లు, బావులు) ఏమి ఉన్నాయో చూసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్లు తమ పరిధిలోని మున్సిపాలిటీల్లో పర్యటించాలని ఆదేశించారు. నీటి సరఫరా, ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నాయా అని పరిశీలించాలని తెలిపారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్‌తో సిద్ధంగా ఉండాలని, మున్సిపాలిటీల్లో మైక్రోప్లాన్‌తో ఉండాలని వివరించారు. బల్దియాల పరిధిలో ప్రతి ఇంటికీ, చివరి గృహాలకు తాగునీరు సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. వాన నీటి సంరక్షణకు ఇంకుడు గుంతలు నిర్మించాలనే విషయంపై అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. వీసీలో జిల్లా నుంచి అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు లావణ్య, అన్వేశ్ తదితరులు పాల్గొన్నారు.

కరెంటు షాక్‌తో చేపలు పట్టిన వారిపై కేసు నమోదు

ఎల్లారెడ్డిపేట, మార్చి 18: కరెంటు షాక్ పెట్టి చేపలు పట్టిన వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రమాకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రానికి చెందిన శివరాత్రి శ్రీనివాస్, కుంచం పరశురాములు, శివరాత్రి మల్లేశ్ గొల్లపల్లి శివారులోని రాపెల్లి వాగులో కరెంటు వైర్‌తో షాక్‌పెట్టి చేపలు పడుతున్నారని, ఇది ప్రజలకు ప్రమాదకరమని గొల్లపల్లికి చెందిన రైతు వంగల శ్రీనివాస్ రెడ్డి ఠాణాలో ఫిర్యాదు చేశాడు. దీంతో ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రమాకాంత్ చెప్పారు.

రాజన్న సన్నిధిలో రద్దీ

ఆలయంలో భక్తులు

వేములవాడ టౌన్, మార్చి 18 : వేములవాడ రాజన్న సన్నిధి సోమవారం పోటెత్తింది. వేలాది మందితో కిక్కిరిసింది. ఉదయం నుంచే భక్తులు ధర్మగుండంలో స్నానాలు చేసి, తలనీలాలు సమర్పించి, తామెత్తు బం